*This Question Paper contains 16 printed pages.*
***(Part - A & Part - B)***

Sl.No. 0100028

| |
|---|
| પ્રશ્ન પેપરનો સેટ નંબર જેની સામેનું વર્તુળ OMR શીટમાં ઘટ્ટ કરવાનું રહે છે. |
| **Set No. of Question Paper circle against which is to be darken in OMR sheet.** |
| **01** |

# 08 (Te)

**(MARCH, 2018)**

**Part - A : Time : 1 Hour / Marks : 50**
**Part - B : Time : 2 Hours / Marks : 50**

## (Part - A)

## మొదటి విభాగం

***Time : 1 Hour]*** ***[Maximum Marks : 50***

సూచనలు:

1) పార్ట్ - **A** లో ఇవ్వబడిన 50 లక్ష్యాత్మక ప్రశ్నలకు తప్పక సమాధానం రాయవలెను.

2) 1 నుండి 50 లక్ష్యాత్మక ప్రశ్నలకు ఒక్కొక్క దానికి 1 మార్కు ఇవ్వబడినది.

3) ప్రతి ప్రశ్న జాగ్రత్తగా చదివి సరియైన సమాధానాన్ని ఓ.యమ్.ఆర్. షీట్‌లో గుర్తించాలి.

4) మీకు ఇచ్చే ఓ.యమ్.ఆర్. షీట్‌లో **(A) O, (B) O, (C) O, (D) O** వలే ఉండును. అనగా ఆంగ్ల **A, B, C, D** ల ప్రక్కన సున్నాలు **(O)** ఉండును. సరియైన సమాధానం ఉన్న అక్షరం ప్రక్క సున్నాను నల్లగా **(●) H.B.** పెన్సిల్‌తో లేదా నల్ల పెన్నుతో చేయవలెను.

5) ప్రశ్న పత్రంలో ముద్రించిన సెట్ నంబరు **OMR** షీట్‌లో ప్రశ్న పత్రం యొక్క కుడివైపున పైభాగములో కేటాయించిన కాలములో వ్రాయవలెను.

---

1) 'త్రివిక్రముడు' పదానికి వ్యుత్పత్త్యర్థాన్ని రాయండి.

(A) విష్ణుమూర్తి (B) బ్రహ్మ

(C) శివుడు (D) కృష్ణుడు

2) 'కాకతీయుల యొక్క కంచుగంట' విగ్రహవాక్యం ఏ సమాసానికి చెందినది.

(A) రూపక సమాసం

(B) చతుర్థీ తత్పురుష సమాసం

(C) విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం

(D) షష్ఠీ తత్పురుష సమాసం

3) 'పెయి' పదానికి పర్యాయ పదాలను తెల్పండి.

(A) తావు, చోటు

(B) శిఖ, విద్య

(C) మేను, దేహం

(D) జలం, క్షుద్భుజ

4) 'కవిత' అనే పదానికి వికృతిని రాయండి.

(A) కథ

(B) కత

(C) కైత

(D) కేక

5) 'పఠనీయ గ్రంథం' పదానికి అర్థం ఏమి.

(A) అద్దె పుస్తకం

(B) మిత్రుని పుస్తకం

(C) చదువ దగిన పుస్తకం

(D) ఏదీ కాదు

6) 'వికాసం' పదానికి పర్యాయ పదాలను తెల్పండి.

(A) ఆధారం, ఆసరా

(B) గొప్ప, ఘనత

(C) స్వచ్ఛందము, అలవోక

(D) వికసనం, వికసించడం

7) జీవచ్ఛవం కావటం కన్నా యశఃకాయుడు కావడం మిన్న.

(A) ఖ్యాతి (B) ప్రకృతి

(C) నీరజ (D) ధరణి

8) బంగారం అంటే అందరికీ ఇష్టం. అందుకే కనకం కొనడానికి అందరూ ఆసక్తి చూపుతారు. ఆ స్వర్ణంతో స్వర్ణకారుల దగ్గరకు వెళ్ళి తమకు నచ్చిన పసిడి ఆభరణాలను తయారు చేయించుకుంటారు. వాక్యంలోని పర్యాయ పదాలు గుర్తించండి.

(A) బంగారం, కనకం, స్వర్ణం, పసిడి

(B) ఇష్టం, ఆసక్తి, నచ్చిన

(C) ఆభరణం, కనకం, స్వర్ణకారులు

(D) పై వాటిలో ఏదీ సరియైన సమాధానం కాదు

9) 'రాజు' ప్రకృతి పదానికి వికృతి పదాన్ని తెల్పండి.

(A) రాయి

(B) రాయడు

(C) రేడు

(D) రేయి

10) త్రికసంధికి ఉదాహరణ ఏమిటి?

(A) సాహసవంతురాలు

(B) ఎక్కాలము

(C) సమైక్యత

(D) దివ్యౌషధం

11) 'విషాదం' పదానికి పర్యాయపదాలు తెల్పండి.

(A) యుద్ధం, సమరం

(B) జ్ఞప్తి, స్మృతి

(C) చుక్కలు, నక్షత్రాలు

(D) ఖేదం, దుఃఖం

12) 'ధర్మము' ప్రకృతి పదానికి వికృతి పదము రాయుము.

(A) దహం

(B) దేహం

(C) దమ్మము

(D) దైహికం

13) ఎత్తులకు + ఎదిగిన = ఎత్తులకెదిగిన దీనిలోని సంధిని తెల్పండి.

(A) ఉత్వసంధి

(B) అత్వసంధి

(C) ఇత్వసంధి

(D) ఆమ్రేడితసంధి

14) అడవిలో ఏనుగుల గుంపు ఉన్నది. ఆ గుంపుకు ఒక గజము నాయకత్వము వహిస్తున్నది. ఆ కరి తన గుంపులోని నాగములను రక్షిస్తుంది. వాక్యంలోని పర్యాయపదాలు గుర్తించండి.

(A) ఏనుగు, నాయకత్వం, గుంపు

(B) అడవి, కరి, తన, గుంపు

(C) ఏనుగు, గజము, కరి, నాగము

(D) ఏదియును కాదు

15) 'చిత్రము' పదానికి నానార్థము రాయండి.

(A) లేఖనం

(B) స్పృహ

(C) తేజస్సు

(D) ఆశ్చర్యం

16) 'శిరస్సు' పదానికి గల పర్యాయ పదాలు తెల్పండి.

(A) మస్తకము, మూర్ధము

(B) మేఘము, ఘనము

(C) హృదయము, డెందము

(D) అంబుదము, హృత్తు

17) 'సత్రము' అనగా

(A) యాగశాల

(B) పాకశాల

(C) ధర్మశాల

(D) పాఠశాల

18) 'నమాజు చదవటానికి ఎందరో వస్తుంటారు. నమాజు చదివి ఎందరో పోతుంటారు'. సామాన్య వాక్యాన్ని సంయుక్త వాక్యంగా రాయండి.

(A) ఎందరో వస్తూపోతూ నమాజు పఠిస్తారు

(B) నమాజు కోసం అందరు వస్తుంటారు

(C) నమాజు చదవటానికి ఎందరో వస్తుంటారు, పోతుంటారు

(D) పైవేవీ కావు

19) 'నిప్పకలు సెరుగగంగ' జాతీయాన్ని ఏ అర్థంలో వాడుతారో తెల్పండి.

(A) శాంతి పూర్వకంగా ఉండడం

(B) మిక్కిలి కోపాన్ని ప్రదర్శించడం

(C) మౌనంగా ఉండడం

(D) ఏదీకాదు

20) వజ్రములకు గోలకొండ పుట్టినిల్లే గదా! వాక్యాన్ని వ్యవహార భాషలో తెల్పండి.

(A) గోలకొండలో వజ్రాలు ఉన్నాయి

(B) వజ్రాలకు గోలకొండ పుట్టినిల్లు కాదు

(C) వజ్రాలకు గోల్కొండ పుట్టిల్లే కదా!

(D) పై వాటిలో ఏదీ కాదు

21) అణ్వాయుధాలు = అణు + ఆయుధాలు నందు గల సంధి ఏమి.

(A) గుణసంధి

(B) వృద్ధిసంధి

(C) యణాదేశసంధి

(D) త్రికసంధి

22) 'వీక్షించు' పదానికి అర్థం తెల్పండి.

(A) నారి

(B) చూచు

(C) రోషము

(D) రత్నము

23) 'వేద పురాణ శాస్త్ర పదవీ నదవీయసి యైన పెద్దయున్' -అనే పద్యపాదం ఏ వృత్తానికి చెందినది.

(A) మత్తేభము

(B) శార్దూలము

(C) ఉత్పలమాల

(D) చంపకమాల

24) 'వీడు' అనే పదానికి నానార్థాలను తెల్పండి.

(A) చంద్రుడు, ప్రభువు

(B) పత్తి, పంకు

(C) విదియ, విద్య

(D) ఇతడు, పట్టణము

25) 'ఇసుక గుండెలు' పదంలోని సమాసం ఏమి.

(A) ద్వంద్వ సమాసం

(B) రూపక సమాసం

(C) సప్తమీ తత్పురుష సమాసం

(D) షష్ఠీ తత్పురుష సమాసం

26) ప్రతి పాదంలో 6 ఇంద్రగణాలు, 2 సూర్యగణాలు కలిగి యుండే పద్యం.

(A) ఆటవెలది

(B) కందం

(C) చంపకమాల

(D) సీసపద్యం

27) 'అంగన' పదానికి అర్థం ఏమి.

(A) స్త్రీ

(B) హిరణ్యము

(C) యాత్ర

(D) దేహం

28) "మేమూ వస్తాం సర్" పిల్లలు గురువు గారితో అన్నారు. ఈ ప్రత్యక్ష కథనంను పరోక్ష కథనంలో చెప్పండి.

(A) మేము వస్తున్నాం సార్

(B) వారు వస్తున్నారు

(C) తాము వస్తాం అని పిల్లలు గురువుగారితో చెప్పారు

(D) అందరం వచ్చేస్తున్నాం గురువుగారు చెప్పారు

29) 'బంతి' అనే వికృతి పదానికి ప్రకృతి పదాన్ని తెలపండి.

(A) పంక్తి

(B) విజ్జ

(C) జాతర

(D) పంతులు

30) రుద్రమదేవి కృపాణముతో శత్రువులను చెండాడింది. వాక్యంలో గీత గీసిన పదానికి పర్యాయ పదం రాయండి.

(A) హస్తం

(B) ఖడ్గం

(C) డమరుకం

(D) శంఖ చక్రాలు

31) 'సవర్ణదీర్ఘ సంధికి' ఉదాహరణ యిమ్ము.

(A) ముక్కంటి

(B) ఏకాకి

(C) దేవాలయాలు

(D) పుట్టినిల్లు

32) 'సంఘపరమైన చెడు ఆచారాలు' పద బంధానికి సరియైన పదాన్ని తెల్పండి?

(A) సాంఘిక దురాచారాలు (B) సొంత కాళ్ళపై నిలబడడం

(C) మహమ్మారి (D) నైతిక మద్దతు

33) "ఉపాధ్యాయుడు జ్ఞానజ్యోతులను ప్రకాశింపజేస్తాడు". వాక్యంలోని అలంకారం ఏమి?

(A) రూపకాలంకారం (B) వృత్త్యను ప్రాసాలంకారం

(C) అంత్యాను ప్రాసాలంకారం (D) లటాను ప్రాసాలంకారం

34) 'అజానుబాహుడు' సమాసపదానికి సరియైన విగ్రహవాక్యాన్ని తెల్పండి.

(A) మూడు కన్నులు కలవాడు

(B) జానువుల వరకు బాహువులు కలవాడు

(C) నాలుగు ముఖాలు కలవాడు

(D) ఏదియుకాదు

35) బృహత్తు అయిన కార్యం విగ్రహవాక్యం ఏ సమాసంనకు చెందినది.

(A) చతుర్థీ తత్పురుష సమాసం

(B) ద్వంద్వ సమాసం

(C) విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం

(D) షష్ఠీ తత్పురుష సమాసం

36) 'హస్తవాసి' పదానికి అర్థాన్ని తెలపండి.

(A) స్నేహము

(B) శత్రువు

(C) చేతి చలువ

(D) ఇష్టం

37) ఈ క్రింది వానిలో 'ఇత్వసంధి' కలిగిన పదాన్ని గుర్తించండి.

(A) దారినిచ్చిరి

(B) ధరాతలమెల్ల

(C) మేనత్త

(D) జగమెల్ల

38) 'బిక్షము' ప్రకృతి పదానికి వికృతి పదాన్ని తెలపండి.

(A) బత్తెము

(B) బచ్చ

(C) బిచ్చము

(D) బిచ్చ

39) 'ధ్యాస' పదానికి అర్థాన్ని తెలపండి.

(A) ధృష్టి

(B) వాంఛ

(C) పువ్వు

(D) మరణం

40) 'నీకు వంద వందనాలు' దీనిలోని అలంకారాన్ని గుర్తించండి.

(A) అంత్యాను ప్రాసాలంకారం

(B) ఛేకాను ప్రాసాలంకారం

(C) వృత్త్యాను ప్రాసాలంకారం

(D) రూపకాలంకారం

41) 'చంచలాక్షి' సమాస పదం నందు గల సమాసం ఏమి?

(A) బహువ్రీహి సమాసం

(B) రూపక సమాసం

(C) విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం

(D) షష్ఠీ తత్పురుష సమాసం

42) 'వృక్షం' పదానికి పర్యాయ పదాలు రాయండి.

(A) తరువు, మృత్యువు

(B) కోరిక, అభిలాష

(C) కుసుమం, పుష్పం

(D) చెట్టు, తరువు

43) 'మనస్సులోని వ్యతిరేక భావాలను తొలగించుకొని మనస్ఫూర్తిగా ప్రవర్తించడం' పద బంధానికి గల పదాన్ని తెల్పండి.

(A) అంకిత భావం

(B) నైతిక మద్దతు

(C) చిత్తశుద్ధి

(D) సాంఘిక దురాచారాలు

44) 'అందచందములు' సమాస పదంలో గల సమాసం పేరు ఏమి?

(A) ద్వంద్వ సమాసం

(B) సప్తమీ తత్పురుష సమాసం

(C) బహువ్రీహి సమాసం

(D) షష్ఠీ తత్పురుష సమాసం

45) మా వూరి పిల్లలకు ఇప్పుడు సీమిడి ముక్కులూ, సింపుల అంగీలూ లేవు - ఇది ఏ రకమైన వాక్యం.

(A) సామాన్య వాక్యం

(B) మహా వాక్యం

(C) సంయుక్త వాక్యం

(D) సంశ్లిష్ట వాక్యం

46) 'భండనభీముఁ దార్తజన బాంధవుఁ డుజ్జ్వల బాణతూణకో' పద్యపాదంలోని గణాలను తెల్పండి.

(A) స, భ, ర, న, మ, య, వ
(B) భ, ర, న, భ, భ, ర, వ
(C) మ, స, జ, స, త, త, గ
(D) న, జ, భ, జ, జ, జ, ర

47) ప్రపంచము + అంతా = ప్రపంచమంతా. దీనిలోని సంధిని తెల్పండి.

(A) ఉత్వసంధి
(B) యణాదేశసంధి
(C) గసడదవాదేశసంధి
(D) ఉకారసంధి

48) 'నాగ్రహము' పదానికి పర్యాయ పదాలు తెల్పండి.

(A) జాతర, జైత్ర
(B) రోషము, క్రోధము
(C) పడతి, నారి
(D) బంగారం, సువర్ణము

49) శ్లేషాలంకారము అనగా

(A) నానార్థములు కలిగియుండడం
(B) వస్తు స్వభావాన్ని ఉన్నది ఉన్నట్లుగా చెప్పడం
(C) ఉన్న దానిని అతిశయించి చెప్పడం
(D) ఉపమాన, ఉపమేయాలకు అభేధం చెప్పడం

50) 'రూపకాలంకారం' లక్షణం ఏమిటి?

(A) ఉపమానానికి, ఉపమేయానికి సమానం
(B) ఉపమేయానికి, ఉపమానం సర్వసమానం కాదు
(C) ఉపమేయానికి, ఉపమానానికి బేధం ఉన్నా లేనట్లు చెప్పడం
(D) పై వానిలో ఏదీ సరియైన సమాధానం కాదు

# 08 (Te)

**(MARCH, 2018)**

## (Part - B)

## రెండవ విభాగం

*Time* : **2 Hours]** **[*Maximum Marks* : *50***

సూచనలు:

1) చేతి వ్రాత స్పష్టంగా వ్రాయవలెను.
2) పార్ట్ - **B** లో నాలుగు ఉప విభాగాలున్నాయి మరియు 1 నుండి 18 ప్రశ్నలు ఉన్నవి.
3) అన్ని ప్రశ్నలకు జవాబులు రాయవలెను. అంతర్గతంగా 'ఎంపిక విధానం' ఇవ్వబడింది.
4) ప్రతి ప్రశ్నకు గల మార్కులు వాటి ప్రక్కనే వేసి ఉన్నవి.
5) ప్రతి విభాగము క్రొత్త పేజీలో మొదలు పెట్టవలెను.
6) క్రమానుసారంగా వ్రాయవలెను.

## ఉప విభాగం - I

■ క్రింద ఇవ్వబడిన ప్రతి ప్రశ్నకు 5 లేక 6 వాక్యాలలో సమాధానం రాయుము. **[8]**

1) కష్టగంతుల లక్ష్మణశాస్త్రి గారిని రచయిత గురుస్థానీయులుగా ఎందుకు భావించారో వివరించండి.

2) చెరువుల ప్రాముఖ్యత ఏమిటి?

3) ఆకలి వల్ల వ్యాసుడు కాశీ నగరాన్ని శపించాలనుకున్నాడు కదా! "ఆకలి - మనిషి విచక్షణను నశింపజేస్తుంది" అనే దాని గురించి రాయండి.

4) నాటి తెలంగాణలో కూడా తెలుగు భాష ఉచ్ఛస్థితిలో ఉందని ఎట్లా చెప్పగలరు?

■ ఈ క్రింది వానిని పరోక్ష కథనంలోకి మార్చి రాయండి. **[2]**

5) రాజకీయ పార్టీలవారు "జనానికి తక్షణం కావాల్సింది కడుపునిండా తిండి, కంటినిండా నిద్ర" అని ఎన్నికల ప్రణాళికల్లో ప్రకటించారు.

6) "పరిపాలనా రంగంలో సంస్కరణలు ప్రవేశపెట్టడం ముఖ్యం" అని ముఖ్యమంత్రి ప్రకటించాడు.

■ క్రింది సంశ్లిష్ట వాక్యాన్ని సామాన్య వాక్యాలుగా విడదీసి రాయండి. [2]

7) గడియారం రామకృష్ణ శర్మ మంచి పాండిత్యం సంపాదించి, అనేక సన్మానాలు పొందాడు.

## ఉప విభాగం - II

■ ఈ క్రింది ప్రశ్నలకు 3 లేక 4 వాక్యాలలో సమాధానం రాయుము. [6]

8) "సిరి మూట గట్టుకొని పోవం జాలిరే"? అనడంలో బలిచక్రవర్తి ఆంతర్యమేమై ఉంటుంది?

9) అలిశెట్టి ప్రభాకర్ "సిటిలైఫ్" కవితల ప్రత్యేకత ఏమిటి?

10) మీ దృష్టిలో అపూర్వ కీర్తిమంతుడంటే ఎట్లా ఉండాలి?

■ ఈ క్రింది ప్రశ్నలకు నాలుగు లేక ఐదు వాక్యాలలో సమాధానం రాయుము. [4]

11) పత్రికల్లోని సంపాదకీయాలకు, సాధారణ వార్తాంశాలకు మధ్యనున్న భేదాలేవి?

12) "ఒక భాషలోని సాహిత్యం చదవడం ద్వారా నాటి పరిస్థితులను అర్థం చేసుకోవచ్చు" దీనిపై మీ అభిప్రాయం చెప్పండి.

13) పద్యం చదివి ఇచ్చిన ప్రశ్నలకు తగిన జవాబు రాయుము. [3]

"చదువది ఎంత గల్గిన, రసజ్ఞత ఇంచుక చాలకున్న, నా
చదువు నిరర్థకంబు, గుణ సంయుతులెవ్వరు మెచ్చరెచ్చటం,
బదునుగ మంచికూర నలపాకము చేసిననైన, నందు ఇం
పొదవెడు నుప్పు లేక రుచిపుట్టగ నేర్చు నటయ్య భాస్కరా!"

ప్రశ్నలు:

1) ఈ పద్యంలో మకుటం ఏది?

2) 'రసజ్ఞత' అంటే ఏమిటి?

3) చదువును దేనితో సమన్వయించారు?

## ఉప విభాగం - III

14) కింది పేరా చదివి, ఐదు ప్రశ్నలకు సరియైన సమాధానాలు రాయండి. [5]

మానసికంగా ఎదగడానికి పరోపకార బుద్ధిని బాల్యం నుంచి నేర్చుకోవాలి. మన వద్ద ఉన్నది ఇతరులకు ఇచ్చి మనం అనుభవించాలి అనే స్వార్థరాహిత్యాన్ని అలవాటు చేసుకోవాలి. అన్నీ మనకే కావాలి - నాకే ఉండాలి అనే భావన ఉండరాదు. దీన్ని 'లోభగుణం' అంటారు. చిన్నప్పడు ఈ గుణం తప్పని ధృతరాష్ట్రుడు, గాంధారి చెప్పకపోవటం వల్లనే దుర్యోధనుడు తరువాత కాలంలో పాండవులకు రాజ్యభాగం ఇవ్వనన్నాడు. ఇతరులు కష్టంలో ఉన్నప్పడు అయ్యో పాపం! అనే సానుభూతి గుణం బాల్యం నుంచే పెద్దల వల్ల పిల్లలు నేర్చుకోవాలి. ఎవరు ఏమైతే నాకేం. 'నాకు, నా పొట్టకు శ్రీరామరక్ష' అనే స్వార్థ ధోరణి ఈ రోజుల్లో పిల్లల్లో అధికమౌతుంది. సహకార జీవన భావన దీనివల్ల లోపిస్తుంది.

ప్రశ్నలు:

1) మనం బాల్యం నుండి ఏమి నేర్చుకోవాలి? ఏమి అలవాటు చేసుకోవాలి?

2) 'లోభగుణం' అంటే ఏమిటి?

3) దుర్యోధనుడు పాండవులకు రాజ్యభాగం ఎందుకు ఇవ్వనన్నాడు?

4) ఈనాడు పిల్లల్లో ఏమి అధికం అవుతోంది?

5) పెద్దల వల్ల పిల్లలు ఏమి నేర్చుకోవాలి?

(లేదా)

పై పేరాగ్రాఫ్‌ను $\frac{1}{3}$ వంతుకు కుదించి రాయుము. మరియు చక్కటి శీర్షికను ఎంపిక చేసి రాయుము.

15) మీ ప్రాథమిక విద్యాభ్యాసం జీవితంలో మీరు మర్చిపోలేని జ్ఞాపకాలను గూర్చి డైరి (దినచర్య)ను రాయుము. [3]

(లేదా)

స్వచ్ఛ్ భారత్ సమావేశం మీ గ్రామంలో జరిగింది. దాని గురించి వివరిస్తూ మిత్రునికి ఇ-మెయిల్ చేయండి.

**16)** "కష్టపడితే విజయాన్ని సాధించవచ్చు". అనే నీతిని తెలియజెప్పతు ఒక నివేదికను తయారు చేయండి. **[5]**

(లేదా)

నిరక్షరాస్యతను నిర్మూలించవలసిన అవసరం తెలియజేస్తూ, అక్షరాస్యత అవసరాన్ని వివరిస్తూ కరపత్రం రూపొందించండి.

## ఉప విభాగం - IV

**17)** దొంగలింపబడిన సైకిల్ గురించి సంబంధిత అధికారికి లేఖ రాయండి. **[4]**

**18)** క్రింద ఇచ్చిన మూడు విషయాలలో ఒక దాని గురించి 200 పదాలకు మించకుండా ఒక వ్యాసం రాయండి. **[8]**

1) మాతృభాషలో విద్యను నేర్చుకోవడం.

2) పర్యావరణ కాలుష్యం - సంరక్షణ.
(వాతావరణ కాలుష్యం - సంరక్షణ).

3) వార్తాపత్రికలు.